ఆరో రోజు నామినేషన్ల జోరు



కమలాపూర్: కేంద్ర మంత్రితో కలిసి నామినేషన్ వేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్



వర్ధన్నపేట: నామినేషన్ అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్



భూపాలపల్లి: నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



వర్ధన్నపేట: నామినేషన్ అందజేస్తున్న బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్

ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ఘట్టం క్లైమాక్స్‌కు చేరుకుంది. నామినేషన్లకు గడువు కూడా దగ్గరపడుతుండడంతో గురువారం అభ్యర్థులు ముందడుగు వేశారు. హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, వర్ధన్నపేట నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్, బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్, పరకాల నుంచి బీజేపీ అభ్యర్థి కాళీప్రసాద్‌రావు తరుపున ఆయన సతీమణి నామినేషన్లు అందించారు. భూపాలపల్లి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ వేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



పరకాల: బీజేపీ అభ్యర్థి కాళీప్రసాద్ తరపున నామినేషన్ వేస్తున్న ఆయన సతీమణి స్వర్ణలత

ప్రపంచానికి దేశం అందించిన అద్భుతం ఆయుర్వేదం

కాశిబుగ్గ: ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుతం ఆయుర్వేద వైద్యం అని అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఆయుర్వేద వాక్ నిర్వహించారు. ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాల నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ జంక్షన్ మీదుగా వెంకట్రామ జంక్షన్ వరకు వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ అల్లోపతి వైద్యంలో నయంకాని వ్యాధులు ఆయుర్వేద వైద్యం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని వివరించారు. అనేక రకాల వైద్య సేవలు వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. వాటిని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుష్ ఆర్‌డీడీ డాక్టర్ రవినాయక్, ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోనాచారి, ప్రొఫెసర్లు డాక్టర్ రవీందర్‌గౌడ్, డాక్టర్ దుర్గాబాయి, డాక్టర్ శిరీష, డాక్టర్ మహేష్, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ధర్మసాగర్: హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఎల్‌బీ కళాశాలలో ఇటీవల జరిగిన అండర్ 19 బాలుర వాలీబాల్ పోటీల్లో మండలంలోని పెద్దపెండ్యాలకు చెందిన బచ్చలకూరి నిఖిల్ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. శుక్రవారం నుంచి ఈనెల 12వ తేదీ వరకు సిద్దిపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో నిఖిల్ వరంగల్ జిల్లా తరుపున పాల్గొననున్నట్లు కోచ్, పీఈటీ సుధాకర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అతడిని సర్పంచ్ ఆకారపు అన్నమ్మ, మాజీ సర్పంచ్ తోట స్రవంతి నాగరాజు, ఎంపీటీసీ నాగయ్య ఉపసర్పంచ్ అభినందించారు.

రాష్ట్రస్థాయి కళా ఉత్సవాలకు ఎంపిక

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థిని మృదులత తెలంగాణ కళాఉత్సవాల పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిణిదేవి తెలిపారు. హనుమకొండలో గురువారం జిల్లా స్థాయి కళాఉత్సవాల పోటీలు నిర్వహించగా మృదులత అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కమిటీ సభ్యులు ప్రశంస పత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికై మృదులతను పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి అభినందించారు.



ప్రశంసపత్రం అందుకుంటున్న మృదులత



ఎంపికైన నిఖిల్

ఐఐఎం శైలిలో ఎంబీఏ కోర్సును అభ్యసించాలి

హన్మకొండ అర్బన్: విద్యార్థులు ఎంబీఏ కోర్సును ఐఐఎం శైలిలో అభ్యసించాలని కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ రిటైర్డ్ డీన్ ప్రొఫెసర్ కృష్ణమాచారి సూచించారు. హంటర్‌రోడ్డులోని న్యూసైన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాల డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్.రాజేశం, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

కాలుష్య రహిత దీపావళిని జరుపుదాం..

విద్యారణ్యపురి: కాలుష్య రహిత దీపావళిని జరుపుదామని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. ఈమేరకు కాలుష్య రహిత దీపావళిపై అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబ్ద కాలుష్యంతో కూడిన దీపావళి కాకుండా సాంప్రదాయ పద్ధతిలో దీపాలు వెలిగించి ఆరోగ్యవంతమైన దీపావళిని ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు సహకరించాలని కోరారు. అసోసియేషన్ కార్యదర్శి అనంత్, బాధ్యులు వేణుగోపాల్, సత్యనారాయణ, సురేందర్, శేఖర్‌గౌడ్, నర్సయ్య, భిక్షపతి, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సుదీర్‌కుమార్, లక్ష్మయ్య, గాంధీ, అలీ, చంద్రమౌళి పాల్గొన్నారు.

చాన్స్ దొరికితే పార్టీ చేంజ్



పరకాల : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి



ఎల్కతుర్తి : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న పొన్నం



ఐనవోలు : బీజేపీలోకి ఆహ్వానిస్తున్న శ్రీధర్

శాయంపేట : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు పార్టీలు మారేందుకు ఆసక్తి చూపుతున్నారు. చాన్స్ దొరికితే చాలు కండువాలు మార్చుతున్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన పలువురు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

ధర్మసాగర్ : మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాతవేణి రమేష్‌తో పాటు మరో 30 మంది గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆయకు కండువా కప్పి ఆహ్వానించారు. కొలిపాక కార్తిక్, మోరేపల్లి రఘుపతిరెడ్డి, ఎండీ అన్వర్, పోసు రవీందర్, కందాల గురుమూర్తి, చట్ల సునీల్ గౌడ్, రంజిత్‌గౌడ్, మోరేపల్లి యాదిరెడ్డి, సుమన్, కొన్నె ప్రశాంత్, గంటే శ్రీకాంత్, శాతవేణి రాజ్‌కుమార్, శివకోటి, ఆవుల సాంబరాజు, శాతవేణి సంపత్ పార్టీలో చేరినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరకాల: మండలంలోని హైబోతుపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువలు కప్పి ఆహ్వానించారు. జెడ్పీటీసీ సిలువేరు మొగిలి, సురేందర్‌రావు, విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు.

నడికూడ: మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

ఆత్మకూరు: మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం బీజేపీలో చేరారు. వారికి బీజేపీ రాష్ట్ర నాయకుడు కన్నెబోయిన రాజయ్యయాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు మందా అయిలయ్య, వంగాల సమ్మిరెడ్డి, మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధానకార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు గుల్లపల్లి వెంకన్న, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు: మండలంలోని నందనం, రాంనగర్, పంథిని గ్రామాలకు చెందిన సుమారు 40 మంది యువకులు గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు, వర్ధన్నపేట అభ్యర్థి కొండేటి శ్రీధర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, నాయకులు ముత్తిరెడ్డి కేశవరెడ్డి, మల్లాది తిరుపతిరెడ్డి, చీటూరి అశోక్, గురుమూర్తి శివకుమార్, బన్న ప్రభాకర్, కుమారస్వామి, రాజు, ఐత రవి, అనిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

దామెర: మండలంలోని సింగరాజుపల్లి, కోగిల్వాయి, ల్యాదెళ్ల గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ అంకం సాంబయ్య, బొంకూరి రవియాదవ్, కుసుమ కన్నయ్య, రాజు, ఎల్లస్వామి, రవి, మస్తాన్, యాదగిరి, నరేష్, అజయ్, నాగరాజు పార్టీలో చేరారు.

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మాజీ ఎంపీ, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పీపీఆర్ నివారణకు జీవాలకు టీకాలు

హసన్‌పర్తి: పీపీఆర్‌వ్యాధి నివారణకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 4.65లక్షల గొర్రెలు, 65వేల మేకలకు టీకాలు వేయనున్నట్లు జిల్లా పశు సంవర్థకశాఖ అధికారి డాక్టర్ వెంకటనారాయణ తెలిపారు. హసన్‌పర్తి మండలం దేవన్నపేటలో పీపీఆర్ టీకా శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించి గొర్రెలకు టీకాలు వేశారు. అనంతరం వెంకటనారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇరువై రోజుల పాటు ఆయా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పీపీఆర్ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు చెప్పారు. ఈనెల 19వ తేదీ వరకు టీకా కార్యక్రమం కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మండల పశువైద్యాధికారి డాక్టర్ అర్చన, ఎల్ఎస్ఏ సురేష్, ఎల్ఎస్ఏ నబీ, సిబ్బంది రాహుల్, ఇఫ్తెకార్ అలీ, గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.



పొట్టేలుకు టీకా వేస్తున్న వెంకటనారాయణ

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

నయీంనగర్: ప్రభుత్వరంగ సాధారణ బీమా సంస్థ న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీలో మోటార్ థర్డ్ పార్టీ బీమా చేయించుకొని ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దానం సదానందం కుటుంబ సభ్యులకు రూ.15 లక్షల చెక్కును అందజేశారు. ఈమేరకు నయీంనగర్ జీఎంఆర్ కాంప్లెక్స్ న్యూ ఇండియా కార్యాలయంలో న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ సీనియర్ డీఎం ఎండీ బషీరుద్దీన్, సిబ్బంది గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బషీరుద్దీన్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు బీమా చేయించుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉంటేనే ఇన్సూరెన్స్ సౌకర్యం అందుతుందని చెప్పారు.



చెక్కు అందజేస్తున్న కంపెనీ అధికారులు

క్లుప్తంగా

అసత్య ఆరోపణలు సరికాదు



దామెర: తాను డబ్బులు తీసుకుని బీజేపీకి అమ్ముడుపోయానని బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపనలు చేయడం సరికాదని పులుకుర్తి మాజీ సర్పంచ్ పెరుక సత్యం అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను ఎలాంటి లాభం ఆశించకుండా బీజేపీలో చేరానని, తనకు గిట్టనివారు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

రజకసంఘం మండల కమిటీ ఎన్నిక

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి రజకసంఘం మండల కమిటీని గురువారం ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చేరాల తిరుపతి, ఉపాధ్యాక్షులుగా నాగవెల్లి రాజయ్య, దేవరాజు శంకర్, గుడెల్లి యాదగిరి, గుడికందుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎదునూరి శ్రీధర్, సహాయ కార్యదర్శిలుగా నాగవెల్లి మొగిలయ్య, పున్నం రాజు, కోశాధికారిగా గుడికందుల తిరుపతి, సలహాదారుడిగా రాచర్ల సారయ్య, గౌరవ సభ్యునిగా నాగవెల్లి మల్లయ్య, సభ్యులుగా రంజీత్, కుమారస్వామి, రుద్రయ్య, సంపత్, నరేష్, లింగయ్య, పోచయ్య, వెంకటరమణ ఎన్నికయ్యారు.

రేపు అనఘాష్టమి వ్రతం

హన్మకొండ కల్చరల్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ములుగురోడ్డులోని వరద దత్త క్షేత్రంలో శనివారం ఉదయం 10గంటలకు వేయిమంది భక్తులతో సామూహిక అనఘాష్టమి వ్రతం నిర్వహించనున్నట్లు దత్త క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు వైవీ.వామన్‌రావు తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలకు సూక్త యాగం, సాయంత్రం 6గంటలకు ధనలక్ష్మీ పూజ జరుగుతుందని పేర్కొన్నారు. పూజలో పాల్గొనాలనుకునే భక్తులు 93901 02111, 92468 92234 నంబర్లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. దత్తపీఠ ఉత్తరాధిపతి దత్త విజయానంద తీర్థస్వామిజీ శుక్రవారం వరంగల్ దత్తపీఠం చేరుకుంటారని వివరించారు. సాయంత్రం 6గంటలకు స్వాగతసభ ఉంటుందని అన్నారు.

వ్యాధి కొలమానాలను లీగల్ మెట్రాలజీ పరిధిలోకి తేవాలి



నయీంనగర్: వ్యాధి కొలమానాలను లీగల్ మెట్రాలజీ పరిధిలోకి తేవాలని వినియోగదారుల సంఘాల జాతీయ ప్రతినిధులు సాంబరాజు చక్రపాణి, చదలవాడ హరిబాబు, శంకర్‌లాల్ చౌరాసియా కోరారు. ఈమేరకు హైదరాబాద్ లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ సిద్ధార్థ్ కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. జ్వరం, బీపీ, షుగర్, కరోనా వ్యాధి నిర్ధారణ కొరకు ఇటీవల వేగంగా ఉపయోగంలోకి వచ్చిన కొలమానాలు వాటర్ మీటర్లు, వాహనాల స్పీడ్ గన్స్, తేమ నిర్ధారణ మిషన్లను తూనికలు కొలతలు లీగల్ మెట్రాలజీ పరిధిలోకి తేవాలని పేర్కొన్నారు. జైలుశిక్ష లేకుండా భారీ జరిమానా విధించే సవరణలపై వినియోగదారుల సంఘాలు, వ్యాపార ప్రతినిధుల అభిప్రాయాలు సేకరణకు లీగల్ మెట్రాలజీ సత్వరమే జిల్లా, రాష్ట్ర స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని కోరారు. అన్ని రాష్ట్రాల్లో అభిప్రాయ సేకరణ పూర్తి కావస్తున్నా తెలంగాణలో మాత్రం ఇంకా ప్రారంభం కాలేదని అన్నారు. దానికి ఈనెల 22 తుది గడువు అని గుర్తుచేశారు.

సాంకేతిక అభివృద్ధి సాధించాలి



మామునూరు: విద్యార్థులు చదువుతోపాటు కృత్రిమ మేధస్సుతో కూడిన సాంకేతిక అభివృద్ధిని సాధించే దిశగా పరిశోధనలు చేయాలని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశ్, కాయిన్ కన్సల్‌టెన్సీ సీఈఓ దుర్గాన వీన్ సూచించారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లర్నింగ్ (సీఎస్ఈ, ఏఐఎంల్) ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై జాతీయ స్థాయి శిక్షణ తరగతులు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రోగ్రామింగ్ స్కిల్స్, కృత్రిమ మేధస్సుతో కూడిన సాంకేతిక అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధస్సు మానవ అభివృద్ధికి ఉపయోగపడేలా సాంకేతిక పరిశోధనలు జరగాలని, అందుకు పారిశ్రామిక అనుసంధాన ప్రాజెక్టులు చేయాలని చెప్పారు. సాంకేతిక పరిశోధన రంగంలో అభివృద్ధి కోసం వివిధ ఎన్ఐటీలు, ఐఐటీలతో కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డాక్టర్ తన్వీర్ జహాన్, సలీమ్, శ్వేత, రంజిత్, తిరుపతిరావు, ఎస్ఎస్‌వీఎస్‌శర్మ, రాజు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

వేలేరు : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఏపీఎం జయసుధ అన్నారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బైరి రాణి, సీసీ అశోక్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

పుట్టిన ఊరికి సేవ చేయడం అదృష్టం



ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌కు వాటర్ డిస్పెన్సర్‌ను అందజేస్తున్న రమేష్

ధర్మసాగర్: పుట్టిన ఊరికి సేవ చేయడం అదృష్టమని ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన తెలంగాణ గెజిటెడ్ అధ్యాపక సంఘ రాష్ట్ర నాయకుడు గంగారపు రమేష్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 20 వేల విలువ గల వాటర్ డిస్పెన్సర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వంతో పాటు పౌర సమాజం తోడ్పాటు అందించినప్పుడే ప్రభుత్వ విద్యా సంస్థలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం దాత రమేష్ మాట్లాడుతూ.. కళాశాలకు తన వంతు సహకారాన్ని అందించానన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల వికాసానికి అస్నాల శ్రీనివాస్ కార్యాచరణ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ అధికారి జ్యోతి, అధ్యాపకులు కనకయ్య, కరుణాకర్, బాబురావు, రాములు, అజీమ్, గణేష్, మంజుల, ప్రభాకర్, గోపాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కుల సంరక్షణ అందరి బాధ్యత

ఎల్కతుర్తి: బాలల హక్కులను సంరక్షించడం అందరి బాధ్యతని సీడీపీఓ స్వరూప అన్నారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం బాలల హక్కుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె విద్యార్థినులకు అవగాహన కల్పించారు. జీవించేహక్కు, చదువుకునే హక్కు, ప్రశ్నించేహక్కు తదితర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ సునీత, జిల్లా కోఆర్డినేటర్ కల్యాణి, సుపర్‌వైజర్ సుశీల, ప్రిన్సిపాల్ అనితాదేవి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ స్వరూప

బీసీలను ఓట్లు అడిగే హక్కు ఆ పార్టీలకు లేదు

- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్‌చందర్‌రెడ్డి

పరకాల: బీసీలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మండల రూరల్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ మళ్లీ ఓట్లు అడగడం విడ్డూరంగా ఉందన్నారు. పరకాల అభివృద్ధిలో వెనుకబాటుకు స్థానిక ఎమ్మెల్యేనే కారణమని ఆరోపించారు. పరకాలను అమరవీరుల జిల్లా చేయాలంటూ ప్రజలు ఉద్యమిస్తుంటే మరోవైపు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శ్రీలంక బీచ్‌లో కాలక్షేపం చేసిన విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జితేందర్, జిల్లా కార్యదర్శులు రామన్న, శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రావు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కొమ్మిడి మహేందర్‌రెడ్డి, మెడికల్ సెల్ కన్వీనర్ కసగాని రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి

భ్రూణహత్యల నిర్మూలనకు కృషి చేయాలి

దామెర: భ్రూణహత్యల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మావతి అన్నారు. మండలంలోని ఊరుగొండలోని రైతు వేదిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బేటీ పడావో–బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బాలికల పట్ల వివక్ష తగదని, లింగ బేధం లేకుండా సమానంగా చూసుకోవాలని సూచించారు. బాలికలు సమానత్వం పొందాలంటే విద్య ద్వారానే సాధ్యమని, వారు చదువులో రాణించాలని అన్నారు. ఆత్మరక్షణ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీహెచ్ ఈడబ్ల్యూ లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సోమయ్య, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వేణుమాధవ్, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు

దామెర: అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్య తీసుకుంటామని మండల పంచాయతీ అధికారి రంగాచారి అన్నారు. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 328–డీ–2లోని పోలసాని విమలరవీందర్‌రెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి అనుమతులు తీసుకోకుండా ఇంటి నిర్మాణ పనులు చేపట్టగా గ్రామ పంచాయతీ నుంచి నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ వారు నోటీసులను బేఖతరు చేసి నిర్మాణాలు కొనసాగించారు. దీంతో అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలను గ్రామ పంచాయతీ సిబ్బంది జేసీబీతో గురువారం కూల్చివేసినట్లు తెలిపారు. నిర్మాణాలు చేపట్టే ముందు పర్మిషన్ తీసుకోవాలన్నారు.



అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న జీపీ సిబ్బంది

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎన్. కల్యాన్ (S.R) : 8686236437 (ఎల్కతుర్తి)
కె. సుధాకర్ (A.C.O) : 9177258410 (హన్మకొండ)